
W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక
13-3-2026
వరంగల్



07

## పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.







# గ్రామాల అభివృద్ధి బాధ్యత మీదే

## పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక దృష్టి సారించాలి



- ప్రజాప్రతినిధుల శిక్షణా కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ
- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతానికి భాగస్వాములు కావాలి
- గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాదని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

\- మహా వరంగల్ బ్యూరో



03

## గుర్తు తెలియని వాహనం ఢీ..

మరిపెడ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామానికి చెందిన బల్లెం ఉదయ్ కిరణ్(22), బండి భిక్షం(22) ఇద్దరు ప్రాణ స్నేహితులు జీవ నోపాధి కోసం హైదరాబాదులో ఉంటూ ఉదయ్ కిరణ్ ల్యాబ్ టెక్నిషియన్ గా పని చేస్తుండగా, భిక్షం వాటర్ ప్లాంట్లో పని చేస్తున్నాడు. ఉదయ్ ఇంట్లో శుభకార్యం ఉండడంతో బుధవారం తిరిగి స్వగ్రామానికి వచ్చాడు.

05



## తగిన గ్యాస్ సరఫరా.. ఇబ్బంది పడుతున్న ప్రజలు

02

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణంతో దేశీయంగా వంటగ్యాస్ సిలిండర్ల సరఫరా తీవ్ర ప్రభావం పడింది. దీంతో తొర్రూరులో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా ఇప్పటికే తగ్గుముఖం పట్టింది. యుద్ధంతో సిలిండర్ల కొరత ఏర్పడటంతో గృహ వినియోగ దారులు, హోటల్ పరిశ్రమలో ఆందోళనకు కారణమైంది.

# ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే నాయిని, మేయర్, జిల్లా కలెక్టర్

**హనుమకొండ మహా:** జిల్లా అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ''ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'' 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించే కార్యక్రమం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి , జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రభుత్వం రూపొందించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చేలా రూపొందించబడిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయడం ఈ కార్యాచరణ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, అదనపు కలెక్టర్ రవి, డీఆర్డీఏ అధికారి మేన శ్రీను, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్ మానస రాంప్రసాద్, జక్కుల రవీందర్,విజయశ్రీ రజాలి,మామిండ్ల రాజు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## ఎనుమాముల పోలీస్ ఠాణాలో ఉచిత వైద్య శిబిరం



**మహా వరంగల్ బ్యూరో:** ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం ఎన్ ఎస్ ఆర్ అపోలో రీచ్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎనుమాముల పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్చి 12 ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత కిడ్నీ పరీక్షా శిబిరం అందరికీ కిడ్నీ ఆరోగ్యం' అనే నినాదంతో ఉచిత కిడ్నీ పరీక్షా శిబిరం నిర్వహించడం జరిగిందని ఇన్స్పెక్టర్ జువ్వాజి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో ఉంటూ, ఒత్తిడితో కూడిన విధుల్లో ఉండే పోలీసులు సిబ్బంది ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆరోగ్య విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే వైద్య పరీక్షలు సమయానుకూలంగా చేయించు కోవాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ వైద్య బృందం పోలీసులకు ప్రజలకు రక్త పరీక్షలు చేసి కిడ్నీల పనితీరును గురించి వివరంగా తెలిపి ఆరోగ్యం పట్ల సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికను వేధిస్తున్న డాన్స్ మాస్టర్‌పై కేసు నమోదు

**మహా వరంగల్ బ్యూరో:** తేదీ.12 3 2026 ఉదయం అందాజా 11 గంటలకు గురువారం హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ బట్టుపల్లిలో డాన్స్ మాస్టర్ గా పనిచేస్తున్న కొమ్ముల కపిల్ అనే వ్యక్తి కామంతో కళ్ళు మూసుకుపోయి అభం శుభం తెలియని ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పై అసభ్యంగా ప్రవర్తిస్తూ చేతులతో బాలిక ప్రవేట్ పార్ట్స్ ను తాకుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ తెలిపారు.

## శిక్షణా కార్యక్రమంలో దంతాలపల్లి సర్పంచ్‌లు

**తొర్రూరు మహా:** దంతాలపల్లి మండలంలో నూతనంగా ఎన్నికైన వివిధ గ్రామాల సర్పంచులు మహబూబాద్ జిల్లాలో జరిగే శిక్షణ మరియు అవగాహన కార్యక్రమానికి వెళ్లడం జరిగింది, రావాలా అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్నటువంటి వివిధ శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని ప్రతి ఒక్క గ్రామ సర్పంచులు సద్వినియోగం చేసుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి సర్పంచ్ పొన్నోటి బాలాజీ, లక్ష్మపురం సర్పంచ్ నల్ల ఆంజనేయులు, వేములపల్లి సర్పంచ్ గుమ్మడవెల్లి రవి, రేపోని సర్పంచ్ బేతమల్ల జయరాజ్, దొనకొండ సర్పంచ్ ఆవుల శ్రావణి సురేష్, గూగుల్ లోత్ మంగీలాల్, తూర్పు తండా పొట్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాపాలన అందించి ఆదర్శ ప్రజా ప్రతి నిధులుగా నిలవాలి

**మహా వరంగల్ బ్యూరో:** ప్రతి గ్రామ పంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక'' 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం గీసుగొండ మండలం ఉకల్ క్రాస్ వద్ద ఎస్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహించారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక'' 99 రోజుల కార్యాచరణపై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధుల అవగాహన సదస్సు కార్యక్రమంలో రెండవ సెషన్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. నూతన ప్రజాప్రతినిధులకు ప్రాథమిక అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రతి గ్రామపంచాయతీలలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు . స్వయం సమృద్ధితోనే గ్రామాలు అభివృద్ధి సాధ్యమన్నారు. అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని సక్రమంగా పాలన చేస్తే మంచి పేరు వస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ మూడంచల వ్యవస్థ నుండి ఐదు అంచల వ్యవస్థ తీసుకొచ్చి గ్రామపంచాయతీల బలుపేతానికి కృషి చేశారు. 29 ప్రధాన అంశాలపై గ్రామ పాలన చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. గంగాదేవి పల్లి జాతీయస్థాయిలో ఆదర్శ గ్రామంగా గుర్తింపునాకు గల ముఖ్య కారణం కూసం రాజమౌళి కృషి మరువలేనిది అన్నారు. వారి సేవలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామ పరిపాలన ప్రజల భాగస్వామ్యంతో చేసినప్పుడే ప్రతి సమస్య పరిష్కరించబడుతుందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్ సమస్యలను పరిష్కరించడం, పారిశుధ్యం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఈ కార్యక్ర మం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలన్నారు.





# గ్రామాల అభివృద్ధి బాధ్యత మీదే





**మహా వరంగల్ బ్యూరో;** గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాదని, గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.

గురువారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై జిల్లాలోని ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా ఇటీవల మరణించిన గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి దార్శనికత కు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్ లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడం, గ్రామాలు పట్టణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే మన పనితీరుకు ప్రధాన ధ్యేయంగా ఉండాలని

ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుధ్యం అత్యంత కీలకమని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, ప్రజల ఆరోగ్యం కాపాడటంలో శానిటేషన్ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామాలు, పట్టణాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రిస్తూ పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం విస్తృతంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించడం అత్యంత అవసరమని తెలిపారు. మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ప్రకృతి విపత్తులను తగ్గించడంలో చెట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామ పంచాయతీలు అవసరమైన మొక్కల కోసం ఇండెంట్ పంపితే సంబంధిత శాఖ ద్వారా సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు ముందడుగు వేయాలని మంత్రి సూచించారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుల సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన గ్రామాలను సందర్శించి అక్కడ అమలు చేసిన విధానాలను తెలుసుకుంటే ప్రజాప్రతినిధులకు పరిపాలనలో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి విశ్వాసాన్ని పొందాలని సూచించారు.పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజలకు చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొంటూ ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల మనసులను గెలుచు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వినూత్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రగతి బాటలో సకల జన హితం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్ల పై 99 రోజులపాటు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులుగా ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చూడటం, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం మన బాధ్యత అని మేయర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పొందిన అవగాహనను తమ ప్రాంతాల్లో అమలు చేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, నర్సంపేట చైర్పర్సన్ లు సారంగపాణి, పెండ్యాల లక్ష్మీ, డిసిపి అంకిత్ కుమార్ , డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆదనవు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు వీరితో పాటు జి.డబ్ల్యూ.ఎం.సి పరిధిలోని కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పజాప్రతినిధులకు ఐడెంటిటీ కార్డులు

కార్యక్రమంలో భాగంగా మంత్రి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్ల కు, ప్రజాప్రతినిధులకు ఐడెంటిటీ కార్డులు అందజేశారు.అనంతరం డీఆర్డీఏ, ఉద్యానవన శాఖ, స్వయం సహాయక సంఘాలు, పునరుత్పాదక ఇంధనతదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని అంశాలపై వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి , మేయర్, కలెక్టర్ లు తిలకించారు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం గుర్తించిన 10 కీలక అంశాల పై ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభలు, ఏప్రిల్ 16 న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజల ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం తో పాటు వ్యవసాయం అభివృద్ధి, విద్యా రంగం, యువత క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ముఖ్య అంశాల పై దృష్టి సారిసస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేసి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.



## పవిత్రత పరస్పర సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగ

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక గోల్డెన్ విల్లాలో గురువారం ముస్లిం మైనారిటీలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. 15వ, 16వ, 17వ డివిజన్ల తో పాటు గీసుగొండ మండల పరిధిలోని ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, సహనం, పరస్పర సోదర భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లా దయా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థనలు చేశారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మ పరిశీలన, సహనం, దాతృత్వం సోదర భావానికి ప్రతీక అని అన్నారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి ఇంటిలో ఆనందం నిండాలని కోరుతూ అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుమ, తహసీల్దార్ రియాజుద్దీన్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తగిన గ్యాస్ సరఫరా.. ఇబ్బంది పడుతున్న ప్రజలు



**తొర్రూరు,మహా:** పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణంతో దేశీయంగా వంటగ్యాస్ సిలిండర్ల సరఫరా తీవ్ర ప్రభావం పడింది. దీంతో తొర్రూరులో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా ఇప్పటికే తగ్గుముఖం పట్టింది. యుద్ధంతో సిలిండర్ల కొరత ఏర్పడటంతో గృహ వినియోగదారులు, హోటల్ పరిశ్రమలో ఆందోళనకు కారణమైంది. సాధారణంగా ప్రతి రోజూ రెండు నుంచి మూడు లోడ్ల గ్యాస్ సిలిండర్లు పట్టణానికి వస్తాయి. కానీ గురువారం ఒక లోడ్ మాత్రమే రావడం గమనార్హం.

ముఖ్యంగా వాణిజ్య సిలిండర్ల సరఫరా పూర్తిగా నిలిపి వేయడం హోటల్, వ్యాపార రంగానికి ఇబ్బందులను కలిగించింది. దీనిపై నగరంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా సరఫరా సమస్య నెలకొందన్నారు. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయన్నారు. 360 సిలిండర్లు మాత్రమే రాగా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేశామన్నారు. ఈ కారణంగా సరఫరాపై ఒత్తిడి పెరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో సిలిండర్ల కొరత ఏర్పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

### బుకింగ్, సరఫరాపై ఆంక్షలు

ఇప్పటి వరకు బుకింగ్ వ్యవధి 15 రోజులుగా ఉండేది. ఇక నుంచి రెండు సిలిండర్లు కలిగిన వినియోగదారులకు బుకింగ్ వ్యవధిని 30 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఒక సిలిండర్ కలిగిన వారిని 21 రోజుల తర్వాతే బుక్ చేసుకోవాలని షరతు విధించారు. వీటన్నింటి నేపథ్యంలో వంట గ్యాస్ వినియోగంలో పొదుపు పాటించడమే ఉత్తమమన్న విషయాన్ని వినియోగదారులు గుర్తిస్తే కొంతైన ఇబ్బందులు తప్పే అవకాశం ఉంది.

## టెండర్ విధానాన్ని రద్దు చేయాలి



**మహా వరంగల్ బ్యూరో:** రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదు లోని వారి కార్యాలయంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో కలిసి చిప్ప వెంకటేశ్వర్లు నేత టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని కొంత మంది అవగాహన లేని అధికారుల అవగాహన రాహిత్యం వల్ల ఈ దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీ ముఖ్యమంత్రి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు నేత వేం నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి కోనంపేట నర్సింగ్ రావు నేత, సహకార సంఘం అధ్యక్షులు పంతగాని శ్రీనివాస్, యెలుగం వెంకటమల్లు, అడిగొప్పుల సంపత్, ఎలుగం సాంబయ్య, ఓం ప్రకాష్, కూచన ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

**తొర్రూరు మహా:** తొర్రూరు మండలం కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు అరచేతిలో వైకుంఠం చూపారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా గిరిజనులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలపరచలేదని బాలు నాయక్ మండిపడ్డారు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సమీక్షంలో ఇచ్చిన మాటను తుంగలోకి తొక్కి గిరిజనులకు మోసం చేస్తున్నారని విమర్శించారు ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో గిరిజనుల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తండాలను రెవెన్యూ హోదా పరిపాలన వైఫల్యం గతంలో ప్రకటించిన గిరిజన తండా గ్రామపంచాయతీలను సంపూర్ణ గ్రామ పంచాయతీలుగా మార్చుడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు దీనివల్ల తండాలో పాలన కుంటుపడుతుందని. తక్షణమే వాటిని రెవెన్యూ విలేజ్ గా గుర్తించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేషన్లు ఏర్పాటు సేవాలాల్ కొమరం భీమ్ ఎరుకల కార్పొరేషన్ ఊసే లేదు ఐటిడిఏలు మహబూబాద్. ఖమ్మం. నల్లగొండ. మహబూబ్నగర్ నిజామాబాద్ జిల్లాలో ఐదు మందిర ప్రాంతంలో ఐటీడీలు ఏర్పాటు అటకెక్కింది నివాసం ఆర్థిక సాయం ఇందిరమ్మ ఇళ్లకు ఆరు లక్షలు గిరిజన బంధు కింద రూపాయలు 12 లక్షల సాయం ఏమైందని ఆయన అన్నారు విద్యార్థులకు మొండిచేయి స్కాలర్ షిప్ పెంపు విద్యార్థులకు స్కూటీలు ఉన్నంత చదువులకు ఇచ్చే ఆర్థిక



సాయం అమలా కావడం లేదని నిరుద్యోగ్యాలకు ఇస్తామన్న రూపాయలు ఐదు లక్షల నిరుద్యోగ భృతి ఊసు లేదు. రాజకీయ ప్రధానిత్య. లంబాడి వర్గానికి వెంటనే క్యాబినెట్ హోదా కలిగిన మంత్రి పదవిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డెకరేషన్ తక్షణమే చట్టబద్ధం చేసి అమలు చేయాలి. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పెద్ద ఎత్తున గిరిజన సంఘాలతో ఐక్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ

## ఇద్దరు యువకులు దుర్మరణం



**తొర్రూరు మహా:** మరిపెడ మండల కేంద్రం లో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామానికి చెందిన బల్లెం ఉదయ్ కిరణ్(22), బండి భిక్షం(22) ఇద్దరు ప్రాణ స్నేహితులు జీవ నోపాధి కోసం హైదరాబాదులో ఉంటూ ఉదయ్ కిరణ్ ల్యాబ్ టెక్నిషియన్ గా పని చేస్తుండగా, భిక్షం వాటర్ ప్లాంట్లో పని చేస్తున్నాడు. ఉదయ్ ఇంట్లో శుభకార్యం ఉండడంతో బుధవారం తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. గత రాత్రి భిక్షం హైదరాబాద్ నుంచి రాగా ఉదయ్ మహబూబాబాద్ వెళ్లి అతన్ని తీసుకుని తన సోదరి ఇంటికెళ్లారు. తిరుగు ప్రయాణంలో మరిపెడ మండలంలోని రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరు ప్రాణ స్నేహితులు ఒకేసారి ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి




**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన -- పట్టణ ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సంక్షేమానికి సంబంధించిన పనులను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. వివిధ పథకాల కింద కొనసాగుతున్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ఈ సమావేశం లో ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు మాధవి లత మహేందర్ డి ఈ లు రోజా రాణి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్

**హన్మకొండ మహా:** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమం సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి తిలకించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, ముఖ్యంగా పారిశుద్ధ్యం, ఇతర థీమ్ల పై జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి బింబించే విధంగా ఈ ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ శాఖల ద్వారా అమలు చేసిన పనులు, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని చిత్రాల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రదర్శన లోని చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా అవగాహన కల్పించడంలో ఇటువంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**హన్మకొండ మహా:** పెద్దమ్మ గడ్డ కెనాల్ కాలువ వద్ద గురువారం ఉదయం అనుమానాస్పద స్థితిలో విజయ్ (47) అనే మగ వ్యక్తి మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వ్యక్తి విజయ్ కార్పెంటర్‌గా పనులు చేస్తూ ఉండేవాడని మృతునికి ఒక కూతురు ఓ కుమారుడు ఉన్నారని సమాచారం. విజయ్ మృతి పై అనుమానం మృతి చెందినవ్యక్తి మృతి పట్ల మృతుని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తిని ఎవరో గుర్తు తెలియని వారుకొట్టి చంపి, కాలువలో పడేసి, ప్రమాదవశాత్తు జరిగి నట్టు చిత్రీకరిస్తున్నారంటూ మృతుల తరపు బంధువుల ఆరోపిస్తున్నారు. ఇంతవరకు ఈ ఘటన పై స్థానిక పోలీసులు ఎటువంటి సమాచారం మీడియాకు ఇవ్వకపోవడం గమనార్హం.

# వాణిజ్య సంస్థలపై ఆకస్మిక దాడులు

## 60 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం



**హన్మకొండ మహా:** రాష్ట్రపౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్ ఆదేశా ల మేరకు జిల్లా పౌర సరఫ రాల శాఖ అధికారులు గురువారం హన్మకొండ నగరం లోని వాణిజ్య సంస్థలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న 60 గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించి నందుకు సంబంధిత వ్యక్తుల పై కేసులు నమోదు చేసి, అత్యవసర వస్తువుల చట్టం సెక్షన్ 6ఎ కింద చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ వినియో గానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టవిరు ద్ధమని పేర్కొంటూ, ఇలాంటి అక్రమాలపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికా రులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ టీం సభ్యులు డిటి భద్రునాయక్, వేణుగోపాల్, సదానందం పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ

## నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు





**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ ను పార్టీ నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈ నెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. గతంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. కాగా, తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు కు రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 9-10 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలందించినారు. వన్నాల వెంకటరమణ వృత్తిరిత్య డాక్టర్. వీరు ఎం.డి.ఎస్, పి.హెచ్.డి దంతవైద్య నిపుణులుగా ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమదైన విశిష్ట సేవలందించారు. అంతేకాకుండా డా.వన్నాల వెంకట రమణ ఇరవై ఏళ్లుగా వాక్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. సుమారుగా 500 కుటుంబాలకు ప్రతీ నెల 10 కిలోల సన్నబియ్యం, తల్లి, తండ్రిని కోల్పోయిన, అనాథ పిల్లలకు తమ చదువులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు పాఠశాల, కళాశాల ఫీజులు కడుతూ ఎందరో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్షా సామగ్రిని అందజేస్తూ పేద విద్యార్థుల చదువుకు ఆర్థికంగా సహకరిస్తు ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధిగా నియమించి నందుకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు.

# ఎమ్మెల్సీని కలిసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు గురువారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నూతన అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, కార్పొరేటర్ శ్రీమాన్ శిరీష తో పాటు యూత్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, కరాటే ప్రభాకర్, బస్వరాజు కుమార్ (పెద్ద), జన్ను రవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి, తోట హరీష్ , జన్ను శ్యామ్ బిల్లా శ్రీకాంత్, తోట బాలరాజు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ మహా:** ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ తన ఛాంబర్ నుండి డీఈవో ఎల్.వి. గిరి రాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామినేషన్ భువనేశ్వరీల తో కలిసి పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలకు 12079 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరవుతారని, ఇందుకోసం 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 64 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 64మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 64 మంది సిట్టింగ్ స్క్వాడ్ సిబ్బంది నియమించబడ్డారని తెలిపారు. పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలలో తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు కల్పించామని, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్ లు సౌకర్యాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పరీక్షల సమయంలో పరీక్ష హాల్స్ పరిశుభ్రంగా ఉండేలా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద బాలురు, బాలికలకు వేరువేరు ఫ్రిస్కింగ్( తనిఖీ) చేపట్టాలన్నారు. ఎల్లుండి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు పూర్తిగా సన్నద్ధమై ఉండాలన్నారు. నిబంధనలను పాటిస్తూ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల ప్రాంగణంలో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సు సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షల నిర్వహణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా తిరునాళ్ళలో మహా (తేరు) ప్రదక్షణ

**హన్మకొండ మహా:** హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా నగర్ లోని ఫాతిమా బృహద్దేవాలయం లో మానసిక శారీరక వికలాంగులకు, రోగులకు ఫాదర్ టి. జోసెఫ్, డి.జోసెఫ్ ఆధ్వర్యంలో స్వస్థత ప్రార్ధనలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 4 30 లకు ఫాతిమా కేథెడ్రల్ దేవాలయంలో ఓరుగల్లు పీఠ పాలనాధికారి డి. విజయపాల్ రెడ్డి తమ సందేశాన్ని అందిస్తూ మరియ తల్లి ప్రార్ధన సహాయం ఎంత శక్తివంత మైనదో వివరించారు. అందరూ మరియ తల్లి ప్రార్ధన సహాయం ద్వారా దేవుని దీవెనలు పొందాలని అన్నారు. పూజా బలి అనంతరం మరియ తల్లి తేరు తో మహా ప్రదక్షిణను ఫాతిమా నగర్, శౌరి నగర్, దర్గా పురవీధులలో జపమాల ధ్యానం చేస్తూ, దేవుణ్ణి స్తుతిస్తూ ప్రార్ధనలు చేశారు. అనంతరం ఫాతిమా మాత బృహదేవాలయం చుట్టూ దివ్య సత్ప్రసాద ప్రదక్షణ నిర్వహించారు. పునీత అంతోని కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మార్చ్ 13 శనివారం రోజున మహోత్సవ ఉత్సవాలు జరగనున్నాయని ఆలయ అర్చకులు తెలిపారు.





## ఆజాంజాహి మిల్ కార్మికులకు న్యాయం చేయాలి

- సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలి
- మిల్లు స్థలంలోనే కార్మికులకు స్థలం కేటాయించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్
- కార్మికులతో కలిసి వెంకట్రామ జంక్షన్ వద్ద ధర్నా.. స్తంభించిన ట్రాఫిక్





**మహా వరంగల్ బ్యూరో:** ఆజాం జాహి మిల్లు కార్మికుల కు మిల్లు స్థలంలోనే రెండు వందల గజాల ఇంటి స్థలాన్ని ప్రతి కార్మికునికి కేటాయించి న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ నగరం లోని వెంకట్రామ జంక్షన్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం తెలుసుకున్న నగరంలోని పోలిస్ అధికారులు తో పాటు భారీగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న కార్మికులతో పాటు నాయకులను శాంతింప చేశారు. ఒక సందర్భంలో పోలీసులకు కార్మికులకు తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ తోపాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మూడు వందల పద్దెనిమిది మంది కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటను నిల బెట్టుకోవాలని కోరారు. ఇందుకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కార్మికుల సమస్య పై దృష్టి సారించాలని కోరారు. జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సంఘటన స్థలానికి వచ్చేదాకా ధర్నాను విరమించేది లేదని కార్మికులు నాయకులు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్, కార్మిక సంఘాల నాయకులు పసుల దాసు, కృష్ణ, రాజేందర్, శ్రీనివాస్ కుమారస్వామి,లత రజిత,పెద్ద మొత్తంలో అజాంజాహి మిల్ కార్మికులు కార్మిక కుటుంబాలు పాల్గొన్నారు.

# యజమానిపై దాడి నలుగురు అరెస్ట్

## రూ. 5 80 000 లక్షల నగదు స్వాధీనం

## మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు




**మహా వరంగల్ బ్యూరో!:** వరంగల్ నగరం బట్టల బజార్ లోని శ్యామల ఎంటర్ ప్రైజెస్ దుకాణంలోకి అక్రమంగా చొరబడి, సదరు యజమాని పై దాడి చేసి సుమారు 10 లక్షల రూపాయల విలువైన వెంట్రుకలను దోచుకెళ్లిన నలుగురు నిందితులను మట్వాడ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు.

### కేసు వివరాల్లోకి వెళ్తే..

నాగిశెట్టి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మట్టెవాడ పోలీసులు ఎల్ డబ్ల్యు -1 బట్టల బజార్‌లో శ్యామల ఎంటర్‌ప్రైజెస్ పేరుతో వెంట్రుకల వ్యాపారం నిర్వహిస్తున్నారు. గతంలో నిందితురాలైన షేక్ బషీరా (ఏ-1) తో కలిసి వ్యాపార లావాదేవీలు నిర్వహించేవారు. ఈ క్రమంలో బషీరా సుమారు 3.5 లక్షల రూపాయలు కుమారస్వామి కి చెల్లించారు. కాగా కొంతకాలంగా కుమారస్వామి ఆమెకు వెంట్రుకలు సరఫరా చేయకుండా, వేరే వ్యక్తితో వ్యాపారం సాగిస్తుండటం తో, తమ డబ్బు లేదా సరుకును ఎలాగైనా వసూళు చేసుకోవాలని నిందితులు పథకం వేసుకున్నారు.

### నేరం జరిగిన తీరు...

గత నెల ఫిబ్రవరి 9 వ తేదీ 2026 సాయంత్రం 5 00 గంటల సమయంలో, నిందితులు షేక్ బషీరా (ఏ-1), షేక్ సలీమా (ఏ-2), షేక్ నయీామ్ అలియాస్ లాడెన్ (ఏ-3) తో పాటు కొత్తపల్లి నాగన్న (ఏ-4) పథకం ప్రకారం మహబూబాబాద్ నుండి వరంగల్ కు వచ్చారు. కుమారస్వామి షాపులోకి అక్రమంగా చొరబడి, ఆయన్ను దూషించి భౌతికంగా దాడి చేసి, షాపులో ఉన్న 3 బ్యాగుల వెంట్రుకలను (విలువ సుమారు రూ. 10 లక్షలు) బలవంతంగా ఆటోలో తీసుకెళ్లారు.

### నిందితుల అరెస్ట్ నగదు స్వాధీనం

మట్వాడ ఇన్‌స్పెక్టర్ ఎన్ కరుణాకర్ (ఎల్ డబ్ల్యూ -7) నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు గురువారం 12 3 2026 పక్కా సమాచారంతో సత్యనారాయణ స్వామి కాలనీ వద్ద నిందితులను అదుపులోకి తీసుకోగా నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. దోచుకెళ్లిన వెంట్రుకలను ఇప్పటికే విక్రయించగా వచ్చిన రూ. 5,80,000 లక్షల నగదును పోలీసులు వారి నుండి స్వాధీనం చేసుకున్నారు.

### నిందితుల వివరాలు

షేక్ బషీరా వయస్సు 45 ఏళ్లు, మహబూబాబాద్.
షేక్ సలీమా వయస్సు 40 ఏళ్లు, మహబూబాబాద్.
షేక్ నయీామ్ ఏ లాడెన్ వయస్సు 21 ఏళ్లు (డిగ్రీ విద్యార్థి).
కొత్తపల్లి నాగన్న ఏ నాగయ్య వయస్సు 39 ఏళు (మేస్త్రీ పని)

నిందితుల పై బి.ఎన్.ఎస్ సెక్షన్లు 296(బి), 329(4), 309(6) కింద కేసులు నమోదు చేసి, వారిని న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# భార్యను హతమార్చిన నిందితుడు అరెస్ట్

## కేసు వివరాలు వెల్లడించిన ఇన్స్పెక్టర్ జె. సురేష్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం భర్త మద్యం మత్తులో భార్యను కిరాతకంగా హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. భార్యను హత్య చేసిన నిందితుడు వరంగల్ జిల్లా ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ ఆర్ నగర్ లో నివాసం ఉంటున్న నిందితుడు అబ్బర బోయిన రాజు మద్యం జూదానికి బానిసైన తన భార్యను రోకలి బండతో కొట్టి అతి దారుణంగా హత్య చేశాడు. ఈ కేసులో నిందితుడైన రాజు ను తేదీ 12 03 2026 ఎనుమాముల పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాల్లోకి వెళ్తే... వరంగల్ నగరం గాంధీనగర్ - 2 కు చెందిన చిలుకలపల్లి సునీత ఫిర్యాదు మేరకు, ఆమె అక్క అబ్బబోయిన అనిత (40), వడ్లకొండ గ్రామానికి చెందిన అబ్బబోయిన రాజు తో 23 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరు ప్రస్తుతం వరంగల్ ఎస్ ఆర్ నగర్ లో నివాసం ఉండగా నిందితుడైన అబ్బార బోయిన రాజు గత కొంతకాలంగా మద్యం, జూదానికి బాని సై తన భార్యను నిత్యం చిత్ర హింసలకు వేధిస్తుండేవాడు. ఈ నెల తేదీ 9 3 2026 ఒక దశదిన కర్మ కార్యక్రమానికి వెళ్లి వచ్చిన తర్వాత, నిందితుడు రాజు తన భార్యతో గొడవపడి చంపాలనే ఉద్దేశంతో ఇంట్లోని రోకలి బండతో ఆమె తల పై బలంగా బాదాడు దీంతో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న అనిత ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆమె అదే రోజు రాత్రి మృతి చెందారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని ఎనుమాముల ఇన్స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు.

# ఆలుమ్నీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

## రిటర్నింగ్ అధికారి డాక్టర్ బందెల మోహన్ రావు

**మహా వరంగల్ బ్యూరో:** కాకతీయ మెడికల్ కళాశాల లోని ఆలుమ్నీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఆయా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులను ఇటీవల అసోసియేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా ఎన్నికైన అభ్యర్థుల వివరాలను అసోసియేషన్ వెల్లడిస్తూఅధ్యక్షుడి గా డాక్టర్ కస్తూరి శ్రీధర్, ఉపాధ్యక్షురాలిగా డాక్టర్ హెచ్ సంధ్యారాణి, ప్రెసిడెంట్‌గా డాక్టర్ బి శైలజా సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ ఎం శేషు మాధవ్, డాక్టర్ కె. అశోక్ రెడ్డి, డాక్టర్ నల్ల సురేందర్ రెడ్డి కోశాధికారిగా డాక్టర్ పి కిషన్ సంపాదకుడు (ఎడిటర్) తో పాటు కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ జి హనుమం తరావు డాక్టర్ జి ఆర్ భరత్ కుమార్, డాక్టర్ ఎస్. అమితాదేవి,డాక్టర్ రజని ప్రియదర్శిని, డాక్టర్ ఆర్ యాకయ్య, డాక్టర్ బి నెహ్రు, డాక్టర్ టి కృపాల్ సింగ్, డాక్టర్ పి సుధీర్ కుమార్,డాక్టర్ జె తిరుపతి రావు, డాక్టర్ ఎండి అన్వర్ మియా, డాక్టర్ యెర్ర శ్రీధర్ రాజు, డాక్టర్ ఏ హెచ్ పుల్లా రావు వీరు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ ఓ ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా జనరల్ సెక్రటరీ పదవికి సంబంధించిన ఎన్నిక తేదీ 15 3 2026 ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అసోసియేషన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు డాక్టర్ బందెల మోహన్ రావు, డాక్టర్ వి జార్జ్ రెడ్డి, డాక్టర్ ఎం రవి కుమార్, తో పాటు సహరిటర్నింగ్ అధికారులు డాక్టర్ కె నాగార్జున రెడ్డి,డాక్టర్ కె మల్లేశం ప్రకటన ద్వారా తెలిపారు.




# అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

## 71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం

## పోలీసులను అభినందించిన సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత

**మహా వరంగల్ బ్యూరో:** వ్యవసాయ బావు లు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 7 మంది నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### అరెస్టైన నిందితుల వివరాలు

ఈ సందర్భంగా అరెస్టు అయిన నిందితుల్లో సిరిగిరి ప్రసాద్ (26) తారకరామా కాలనీ, ఓదెల గ్రామం, పెద్దపల్లి జిల్లా
మోతే రాజు (25), భగత్ సింగ్ నగర్, చున్నంబట్టి కాలనీ, మంచిర్యాల టేకు నవీన్ ప్రగతి నగర్, ఎన్టిపిసి, గోదావరిఖని
మోటం తిరుపతి గాంధీ నగర్, మంచిర్యాల టౌన్
వారణాసి లక్ష్మణ్ (26) ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల
మోటం నరేష్ (25) గాంధీనగర్, మంచిర్యాల
వస్తం భీమేష్ (28) భగత్ సింగ్ నగర్, మంచిర్యాల
దొంగతనాలకు పాల్పడిన విధానం పోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు అలాగే కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైంది.

### గత నేర చరిత్ర

నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

### మొత్తం 71 మోటార్ల దొంగతనం

దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ, కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.

### పోలీసులకు అభినందనలు

ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ ఎఏఓ మొహమ్మద్ సల్మాన్ పాషా, ఎస్సై శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ దిలీప్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత అభినందించారు.